ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం

తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.

aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 12TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 312 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 12 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 312 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భారత్ ఆకాంక్షలను గౌరవిస్తాం: చైనా

భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి మద్దతు






# 73.01శాతం పోలింగ్

- మునిసిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91శాతం
- 59.68శాతం తో నందికొండలో అత్యల్పంగా
- కార్పొరేషన్లలో అత్యధికంగా నల్లగొండలో 77.36శాతం
- అత్యల్పంగా నిజామాబాద్‌లో 59.12శాతం పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న 38,09,406 మంది
- మిర్యాలగూడలో బీఆర్ఎస్ ఏజెంట్లపై కర్రలు, రాళ్లతో
- కాంగ్రెస్ వర్గీయుల దాడి.. ఇద్దరి పరిస్థితి విషమం
- కామారెడ్డిలో కాంగ్రెస్ నేతలతో బీజేపీ నేతల గొడవ
- రాళ్లదాడితో ఉద్రిక్తత.. బీజేపీ కార్యకర్తకు తీవ్రగాయాలు


## మార్చిలో పరిషత్ వార్!

మొదటి వారంలో రెండు విడతల్లో జరిగే చాన్స్.

. రైతు భరోసా నిధులు ఖాతాల్లో వేసి ఎన్నికలకు

మునిసిపల్ ఎన్నికల్లో 80% స్థానాలు తమవేనన్న అంచనాలో అధికార కాంగ్రెస్

కేంద్రం వద్ద పెండింగ్‌లో రూ.450 కోట్ల నిధులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :**

రాష్ట్రం లో పరిషత్ ఎన్నికలను మార్చిలో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మునిసిపల్ ఎన్నికల్లో ఫలితాలు తమ అంచనాల మేరకు ఉంటే.. అదే ఊపులో పరిషత్ ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో ఉంది. ప్ర స్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఎన్నికలు జరగకపోతే జిల్లా, మండల పరిషత్‌లకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.450 కోట్ల నిధులు మురిగిపోయే అవకాశం ఉంది. అందుకే పరిషత్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అన్నీ కుదిరితే.. బడ్జెట్ సమావేశాలకు ముందే ప్రభుత్వం పరిషత్ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని అధికార కాంగ్రెస్ వర్గాలు

## అత్యధిక స్థానాలు మనవే

మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మనవే

కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై ప్రజల్లో హర్షం -బీఆర్ఎస్‌పై జనంలో ఇప్పటికీ విముఖత

బీజేపీకి తెలంగాణలో పరిస్థితులు ఎన్నటికీ అనుకూలంగా ఉండవు..

ఖర్గేతో సీఎం రేవంత్‌రెడ్డి -ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడితో ఏకాంత చర్చలు

ఇదే ఉత్సాహంతో ముందుకెళ్లండి.. పార్టీని మరింత బలోపేతం చేయండి.. ఖర్గే సూచన



## మునిసిపల్ ఎన్నికల్లో మాదే గెలుపు

90 శాతం స్థానాలు మావే

ప్రతిపక్షాల ఆరోపణలు ప్రజలు నమ్మలేదు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :**

రాష్ట్రంలో నిర్వహించిన మునిసిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించబోతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోలింగ్ సరళిని గమనిస్తే, సుమారు 90 శాతం పైగా స్థానాల్లో తమ పార్టీ ఆధిక్యం సాధించబోతోందని ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి

## పోలింగ్ అయ్యేదాకా పంచుడే!



హైదరాబాద్, ఫిబ్రవరి 11: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున నోట్ల వర్షం కురిసింది. పోలింగ్ రెండు రోజుల ముందు నుంచి పెద్దఎత్తున డబ్బులు పంపిణీ చేసిన అభ్యర్థులు, వారి అనుచరులు... బుధవారం పోలింగ్ ముగిసే సమయం వరకూ కొనసాగించారు. స్థానిక సంస్థల ఎన్నికలు కావటం, కొన్ని సందర్భాల్లో ఒక్క ఓటు,

# 73.01శాతం పోలింగ్





హైదరాబాద్, ఫిబ్రవరి 11

పురపోరు కోసం ఓటర్లు పోటెత్తారు. పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణలు.. గొడవలు, వాగ్వాదాలతో అక్కడక్కడా కాస్త ఉద్రిక్తతలు నెలకొన్నా ఓటర్లు పెద్ద ఎత్తున బూత్‌లకు తరలివచ్చి ఓటు వేశారు. మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 116 మునిసిపాలిటీలకు చెందిన 2,569 వార్డు కౌన్సిలర్లు, ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్లకు చెందిన కార్పొరేటర్ల ఎన్నిక కోసం బుధవారం పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 73.01 శాతం పోలింగ్ నమోదైంది. పురుషులకన్నా ఎక్కువ సంఖ్యలో మహిళా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడం విశేషం. మునిసిపాలిటీల వారీగా చూస్తే.. యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో అత్యధికంగా 91.91శాతం, అత్యల్పంగా నల్లగొండ జిల్లా నందికొండ మునిసిపాలిటీలో 59.68శాతం పోలింగ్ నమోదైంది. కార్పొరేషన్లవారీగా చూస్తే.. నల్లగొండ కార్పొరేషన్‌లో అత్యదికంగా 77.36శాతం అత్యల్పంగా నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో 59.12శాతం పోలింగ్ నమోదైంది. 8,203 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ప్రారంభంలో మందకొడిగా సాగినా.. ఆ తర్వాత ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరకున్నారు. ఫలితంగా మధ్యాహ్నం ఒంటిగంటకు 48.54శాతం, 3 గంటలకు 62.09శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 5గంటల వరకే ఓటు వేసేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని క్యూలో నిల్చున్న వారికి ఓటువేసే అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల్లో మొత్తంగా 52,17,413 మంది ఓటర్లకు గాను 38,09,406 మంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటువేశారు. వీరిలో పురుషులు 18,51,829, మహిళలు 19,57,226 ఇతరులు 351 మంది ఉన్నారు. శుక్రవారం (13వ తేదీన) ఓట్ల లెక్కింపు జరగనుంది.

అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రకారం 116 మునిసిపాలిటీల్లోని మొత్తం 2,582 వార్డులకుగాను 12 వార్డులు ఏకగ్రీమయ్యాయి. ఒకవార్డులో ఎన్నిక వాయిదా పడటంతో 2,569 వార్డుల్లో పోలింగ్ నిర్వహించారు. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 414 డివిజన్‌లకుగాను రెండుచోట్ల ఏకగ్రీవం కాగా.. 412 స్థానాలకు పోలింగ్ చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. పోలింగ్ పూర్తికావడంతో బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ 137 స్ట్రాంగ్‌రూంలకు తరలించామని చెప్పారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఎస్ఈసీ వెల్లడించారు. 16న మునిసిపాలిటీల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుందని, అదేరోజు వారంతా ప్రమాణస్వీకారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండలోని 25వ డివిజన్‌లో పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు ఘర్షణకు దిగడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి కార్యకర్తలను చెదరగొట్టారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 13వ వార్డు గాంధీనగర్‌లో టీఆర్పీ (తెలంగాణ రాజ్యాధికార పార్టీ), కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కాంగ్రెస్ నాయకులు దొంగ ఓట్లు వేస్తున్నారని టీఆర్పీ నాయకులు గొడవకు దిగడంతో ఇరుపార్టీ కార్యకర్తల నడుమ ఘర్షణ జరిగింది. పలువురికి గాయాలయ్యాయి. గద్వాల 8, 19 వార్డుల్లో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని, వాళ్లను తీసుకొచ్చిన వ్యక్తులను గుర్తించి చితకబాదారు. కామారెడ్డిలోని 9వ వార్డులోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ నేతలు దొంగ ఓట్లు వేయిస్తున్నారంటూ బీజేపీ నేతలు నిలదీయడంతో ఘర్షణ జరిగింది. కొందరు రాళ్లతో దాడి చేయడంతో బీజేపీ కార్యకర్తకు తీవ్ర గాయాలయ్యాయి. మిర్యాలగూడ 20వ వార్డు రెడ్డి కాలనీలో పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గీయులు దాడికి దిగారు. దొంగ ఓట్లు వేయిస్తున్నారన్న అనుమానం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగట?ప్రపార్టీ కార్యకర్తలు దాడి చేయడంతో ఆ పార్టీకి చెందిన ఎయిర్‌టెల్ అశోక్ అనే బీఆర్ఎస్ కార్యకర్త గాయపడ్డాడు.

### గొడవలు, ఘర్షణలు

మునిసిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా గొడవలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ 7వ వార్డులో మంగళవారం రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రచారం ముగిశాక ఓటర్లకు డబ్బులు పంచుతున్నారంటూ ఇరువర్గాలు గొడవకు దిగాయి. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఒకదశలో బీఆర్ఎ?సకు చెందిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి అక్కడికి చేరుకుని తమ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిని గృహ నిర్బంధం చేశారంటూ, కాంగ్రెస్ పార్టీకి చెందిన బయట వ్యక్తులు బస్తీల్లో తిరుగుతూ డబ్బులు పంపిణీ చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి సీతారాంపేట్ గేట్ వద్ద ఆందోళనకు దిగారు. బయట వ్యక్తులు ఎవరున్నా పంపించేస్తామని పోలీసులు సర్దిచెప్పి పంపారు. నల్లగొండలోని 37వ డివిజన్‌లోని రవీంద్రనగర్ ప్రాంతంలో పోలింగ్ పూర్తయ్యాక బాక్సులు తరలించే విషయంలో వివాదం నెలకొంది. ఏజెంట్ల సమక్షంలో బాక్సులు తరలించకుండా పాఠశాల వెనుకనుంచి బాక్సులను తీసుకెళుతున్నారంటూ బీఆర్ఎస్, బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు బస్సును అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయిజ 19వ వార్డులో స్వస్తిక్ ముద్ర ఇచ్చే అధికారి చేతి గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లకు సూచిస్తుండటంతో వి?ధుల నుంచి తొలగించారు.

### మిర్యాలగూడలో కాంగ్రెస్ అభ్యర్థి వీరంగం

నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఓ బూత్‌లో బీఆర్ఎస్, సీపీఎం కూటమి తరఫున ఏజెంట్లుగా వ్యవహరించిన షేక్ మస్తాన్, షేక్ జమీన్, షేక్ బడేమియాపై పోలింగ్ అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జావేద్, ఆయన సోదరులు తమ అనుచరులతో కలిసి కర్రలు, ఇనుపరాడ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో మస్తాన్, జమీన్, బడేమియాకు తీవ్రగాయాలయ్యాయి. వారిని బాధిత కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో మస్తాన్, జమీన్ పరిస్థితి విషమంగా ఉండటంతో నల్లగొండలోని ఆస్పత్రికి తరలించారు. అయితే జావేద్ అనుచరులు ఆ ఆస్పత్రికి చేరుకుని మరోమారు దాడికి యత్నించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు సిద్ధార్థ ఏరియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న కార్యకర్తలను పరామర్శించేందుకు వచ్చిన సందర్భంలో అతనిపైనా దాడికి యత్నించారు.

### ఎంపీ అర్వింద్‌పై కేసు

ఎన్నికల సందర్భంగా డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందిని దుర్భాషలాడారనే ఆరోపణలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై కేసు నమోదు చేసినట్లు టౌన్-1 ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు హరిచరణ్ మార్వాడి స్కూల్‌లోని పోలింగ్ బూత్ వద్దకు అరవింద్ తన అనుచరులతో కలిసి వెళ్లినట్లు సమాచారం. అక్కడ ఎన్నికల బందోబస్తు విధుల్లో ఉన్న గుర్రం నారాయణ, హెడ్ కానిస్టేబుల్ సలీం, పోలీస్ కానిస్టేబుల్ బి.గోవర్ధన్, మాక్లూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన శ్రీనివ్ష?సను పరుష పదజాలంతో అరవింద్ దూషించినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. '287 పోలింగ్ బూత్ ఎక్కడ? అభ్యర్థిని ఎవరు బయటకు పంపారు? తన్నులు తింటారా?' అంటూ పోలీసులపై అరవింద్ విరుచుకుపడటమే కాకుండా, తన కార్యకర్తలను లోపలికి వెళ్లండంటూ ఆయన ప్రేరేపించారని డ్యూటీలో ఉన్న పోలీసులు ఆరోపించారు. పోలీసులు వారించినా వినకుండా 285, 286, 287 బూత్‌లలోకి ప్రవేశించి విధులకు ఆటంకం కలిగించినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై బాధిత సిబ్బంది ఫిర్యాదు మేరకు ఎంపీ అర్వింద్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

# మార్చిలో పరిషత్ వార్!



అంటున్నాయి. రైతు భరోసాకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన ప్రకారం మునిసిపల్ ఎన్నికలు ముగిశాక ఈ నిధులను రైతుల ఖాతాల్లో వేసి.. ఆ తరువాత పరిషత్ ఎన్నికలకు వెళ్లనున్నట్లు చెబుతున్నాయి. మార్చి తొలివారంలో రెండు విడతల్లో ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉందంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరిగిన వరుస ఎన్నికల్లో ఆ పార్టీకి సానుకూల ఫలితాలే వస్తున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో ప్రతిపక్షం బీఆర్ఎ?సకు చేదు ఫలితాలు ఎదురవుతున్నాయి.

### ప్రతిపక్షాలు తేరుకోక ముందే..

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎ?సకు ఒక్క సీటు కూడా రాకపోగా.. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సిటింగ్ సీట్లను కూడా కోల్పోయింది. పంచాయతీ ఎన్నికల్లో 60 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలను అధికార కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. బీఆర్ఎస్ 26శాతానికే పరిమితమైంది. దీంతో మునిసిపల్ ఎన్నికల్లోనూ 80శాతానికి పైగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటామని కాం గ్రెస్ నాయకత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లు దక్కించుకున్న బీజేపీ.. ఆ ఎన్నికలతోపాటు జరిగిన కంటోన్మెంట్ ఉపఎన్నికలో ప్రధాన ప్రత్యర్థిగా నిలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, పంచాయతీ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో మునిసిపోల్‌లోనూ కాంగ్రెస్ హవానే ఉంటుందన్న అంచనాలో ఉన్న సీఎం.. ఇదే వేడిలో పరిషత్ ఎన్నికలూ నిర్వహించాలని యోచిస్తున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం ఇంకా తేరుకోని ప్రస్తుత పరిస్థితుల్లోనే ఈ ఎన్నికలూ పూర్తి చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

### ఎన్నికలతో ఖజానాకూ ఉపశమనం!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్ర ఖజానాకు కూడా ఉపశమనం లభిస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటిదాకా పరిషత్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.450 కోట్ల దాకా రాష్ట్ర ప్రభుత్వానికి రాకుండా నిలిచిపోయాయి. ఈ ఆర్థిక సంవత్సరంతో 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి ముగియనుండడంతో కేంద్రం నుంచి రావాల్సిన ఈ మొత్తం మురిగిపోయే ప్రమాదం ఉందంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పరిషత్ ఎన్నికలు నిర్వహించి.. వివరాలు పంపిస్తే పెండింగ్ నిధులను కేంద్రం విడుదల చేస్తుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే కేంద్రానికి వివరాలు సమర్పించి.. నిధులు విడుదలయ్యేందుకు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుందని అంటున్నారు. మరోవైపు పరిషత్ ఎన్నికలకు సంబంధించి డెడికేటెడ్ కమిషన్ రిజర్వేషన్లను ఖరారు చేసి, వాటి ని క్యాబినెట్ ఆమోదించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉంటుంది. ఇంకో వైపు మార్చి 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు బిజీగా ఉంటారు. ప్రభుత్వ స్కూళ్లలోనూ బోర్డు పరీక్షలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పరిషత్ ఎన్నికలు నిర్వహించాలంటే మొ దటి రెండు వారాల్లోనే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అంతా అనుకున్నట్లుగా జరిగితే మార్చి మెదటి వారంలోనే రెండు విడుతలుగా పరిషత్ ఎన్నికలు జరిగేందుకు ఆస్కారం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### జీహెచ్ఎంసీ ఎన్నికలు ఆరు నెలల తర్వాతే..

జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల ఎన్నికలు ఆరు నెలల తర్వాతే నిర్వహించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కొత్త కార్పొరేషన్లు కుదురుకోవాల్సి ఉండటం, మార్చి, ఏప్రిల్ నెలల్లో విద్యార్థులకు పరీక్షలు ఉండటం, ఆ తర్వాత ఎండలు తదితర కారణాలతో ఆరు నెలల తర్వాతే ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉందంటున్నారు. ఈ ఆరు నెలల్లో మూడు కార్పొరేషన్లలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ఆ తర్వాత ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు చెబుతున్నారు.

## బీఆర్ఎస్ లేవదు..బీజేపీ చాలదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పారు. బుధవారం సాయంత్రం రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్, రఘువీర్‌రెడ్డితో కలిసి రేవంత్ ఆయనను కలిశారు. ఐదు నిమిషాలు అందరూ ఖర్గేతో మాట్లాడిన తర్వాత సుమారు 25 నిమిషాలపాటు ఖర్గే, రేవంత్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో మునిసిపల్ ఎన్నికలు, కాంగ్రెస్ సాధించబోయే మునిసిపాలిటీల గురించి రేవంత్ వివరించారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై రాష్ట్ర ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, ప్రభుత్వ పథకాలపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా రేవంత్ చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, మునిసిపాలిటీల్లోనూ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అవినీతి, అక్రమాలతో ఆ పార్టీ పట్ల ప్రజల్లో విముఖత పెరిగిందన్నారు. దీంతో బీఆర్ఎస్ అవినీతిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని, అక్రమాలన్నింటినీ పూర్తిస్థాయిలో వెలికితీయాలని సీఎం రేవంత్‌రెడ్డికి.. ఖర్గే సూచించినట్టు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు, కేసీఆర్‌కు నోటీసులు తదితర అంశాలను రేవంత్ వివరించగా.. దీనిపై ప్రజల్లో ఎటువంటి చర్చ జరిగిందని ఖర్గే ఆరా తీసినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణ, శాఖల మార్పు, నామినేటెడ్ పదవులపై కూడా ఖర్గేతో రేవంత్ చర్చించినట్టు తెలిసింది. మొత్తంగా రాష్ట్రంలో పాలనపై ఖర్గే సంతృప్తి వ్యక్తం చేసినట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఆలోచనపై రేవంత్‌ను అభినందించినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. చివరగా తెలంగాణలో బీజేపీ పరిస్థితిపైనా ఖర్గే ఆరా తీశారని, అయితే.. తెలంగాణలోని పరిస్థితులు బీజేపీకి ఎప్పటికీ అనుకూలం కాదని రేవంత్ చెప్పినట్లు తెలిసింది. అంతకుముందు, మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా కొడంగల్‌లో ఓటు వేసిన అనంతరం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి బయలుదేరారు. మధ్యాహ్నం 3.10 గంటలకు ఢిల్లీకి చేరుకున్న సీఎం విమానాశ్రయం నుంచి తుగ్లక్ రోడ్డులోని తన అధికారిక నివాసానికి వెళ్లారు. కాగా, గురువారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని, పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది.

## పోలింగ్ అయ్యేదాకా పంచుడే!

ఒండు ఓట్లతో కూడా ఫలితాలు తారుమారయ్యే పరిస్థితులు ఉండటంతో ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. చివరి క్షణం వరకు సాధ్యమైనన్ని ఓట్లు వేయించటానికి శాయశక్తులా పనిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో బుధవారం పోలింగ్ జరిగింది. పోలింగ్ రోజున దూర ప్రాంతాల నుంచి వచ్చిన నాన్ లోకల్ ఓటర్లపై దృష్టి పెట్టిన అభ్యర్థులు, అనుచరులు... వారిని వచ్చీరాగానే పట్టుకున్నారు. ఓటర్లు కూడా ఊర్లో అడుగుపెట్టగానే 'అన్నా.. మేమొచ్చినం, అక్కా.. మేమొచ్చినం...' అంటూ అభ్యర్థులకు ఫోన్లు చేశారు. దీంతో అభ్యర్థులు, వారి అనుచరులు వెళ్లి డబ్బులు ముట్టజెప్పారు. కొందరు ఓటర్లకు చీరెలు, సారెలు, కుంకుమ భరిణెలు, మద్యం బాటిళ్లు, మాంసం కవర్లు కూడా పంచారు. కొందరైతే 'నిన్న మా వార్డులో వారికి అంతిచ్చారు? అంతదూరం నుంచి వస్తే మాకు ఇంతేనా?' అని అభ్యర్థులతో కొట్లాడి మరీ డబ్బులు తీసుకున్నారు. విచిత్రమేమిటంటే.. కొందరు ఓటర్లు అన్ని పార్టీల అభ్యర్థులతోనూ టచ్‌లో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థుల నుంచి కూడా డబ్బులు డిమాండ్ చేసి తీసుకున్నారు. చివరి సమయంలో పోలింగ్ కేంద్రాల సమీపంలో కూడా డబ్బుల పంపకాలు జోరుగా జరగటం గమనార్హం. కాగా, ముందే ఇంటింటి సర్వే చేసుకొని స్థానికంగా ఎవరున్నారు? ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల్లో ఎవరెవరు ఉంటున్నారో తెలుసుకొని జాబితాలు తయారు చేశారు. వారి ఫోన్ నెంబర్లు సేకరించారు. పోలింగ్‌కు నాలుగైదు రోజుల ముందు నుంచే ఫోన్లు చేశారు. ఎలాగైనా వచ్చి తమకు ఓటేయాలని అభ్యర్థించారు. ప్రయాణ ఖర్చులకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా డబ్బులు ముట్టజెప్పారు. హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల్లో ఉండేవారితోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉంటున్న వారికి కూడా ఫోన్లు చేసి ఓటేయడానికి రావాలని కోరారు. హైదరాబాద్‌లో ఎక్కువ మంది ఓటర్లు ఒకే ప్రాంతంలో ఉన్నట్లయితే అభ్యర్థులు కొద్దిరోజుల ముందే కలిసివెళ్లారు. కాగా, స్థానికంగా ఉంటున్నవారికి మంగళవారం నుంచే పంపకాలు మొదలుపెట్టి ఓటుకు సగటున రూ.1,000 నుంచి రూ.2,500 వరకు ఇచ్చారు. మేయర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులైతే రూ.3 వేల నుంచి రూ. 5 వేల చొప్పున పంపిణీ చేశారు.


## మునిసిపల్ ఎన్నికల్లో మాదే గెలుపు

కార్యక్రమాలకు ఓటర్లు పట్టం కట్టారని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాల్లో కనిపిస్తున్న వేగం, పరిపాలనలో పారదర్శకత ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాయని విశ్లేషించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని ఆయన వివరించారు. మునిసిపాలిటీల్లో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఓటర్లలో సానుకూల భావనను కలిగించాయని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. ప్రతిపక్షాలు చేసిన అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మలేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ శ్రేణులకు, అభ్యర్థులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## భారత్ ఆకాంక్షలను గౌరవిస్తాం: చైనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎ?ససీ)లో శాశ్వత సభ్యత్వం కోసం ఇప్పటివరకూ భారత్ ప్రయత్నాలకు మోకాలడ్డిన చైనా స్వరం మార్చింది. ఈ విషయంలో భారతదేశ ఆకాంక్షలను తాము అర్థం చేసుకున్నామని, వాటిని గౌరవిస్తామని తెలిపింది. అలాగే భారత్ అధ్యక్షతన జరగబోయే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా చైనా ఎగ్జిక్యూటివ్ వైస్ ఫారిన్ మినిస్టర్ (ఈవీఎ?ఫఎం) మా జావ్‌షు ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ నెల 8 నుంచి 10 వరకూ జరిగిన బ్రిక్స్ షెర్పా సమావేశాల్లో పాల్గొనేందుకు ఆయన భారత్ వచ్చారు.

## అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం పాడాల్సిందే!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: అధికారిక కార్యక్రమాలలో వందేమాతరం పాడాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వందేమాతరం ఆలపించే చోట సభికులంతా శ్రద్ధగా లేచి నిల్చోవాల్సిందేనని పేర్కొంది. జాతీయ గేయం(వందేమాతరం), జాతీయ గీతం(జనగణమన) రెండూ ఆలపించాల్సిన సందర్భాలలో ముందుగా వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలనూ పాడాల్సిందేనంది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ గతనెల 28న ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలలో వందేమాతరం ఆలాపనకు సంబంధించి తాజా మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణపతాకం ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు తదితర సందర్భాలలో 3 నిమిషాల 10 సెకండ్ల వ్యవధితో జాతీయ గేయంలోని ఆరు చరణాలను పాడాలని పేర్కొంది. పాఠశాలల కార్యకలాపాలు జాతీయ గేయం ఆలాపనతోనే మొదలవ్వాలని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150వ సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జాతీయ జెండా వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్‌లు తప్ప ఇతర ఉత్సవ కార్యక్రమాలు, ఏదైనా ప్రభుత్వ కార్యక్రమానికి, లేదా ప్రజాకార్యక్రమానికి రాష్ట్రపతి రాక తదితర సందర్భాలలో జాతీయ గేయం అధికారిక వెర్షన్‌ను ఆలపించాలని తాజా ఆదేశాల్లో పేర్కొంది. పాఠశాలల నిర్వాహకులు తమ కార్యక్రమాలలో జాతీయ గేయం, జాతీయ గీతం ఆలాపనకు, విద్యార్థుల్లో జాతీయ జెండా పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశించింది. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ తదితర పురస్కారాల ప్రదానోత్సవాలు, రాష్ట్రపతి పాల్గొన్న కార్యక్రమాలు, రాష్ట్రపతి రాక, వీడ్కోలు సందర్భాలలోనూ జాతీయ గేయం ఆలపించాలి. అలాగే, జాతీయ గీతం ఆలాపనకు ముందు మృదంగం వాయిద్యాలు తప్పనిసరి అని తాజా ఆదేశాల్లో పేర్కొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.






**కొత్తగూడెం కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ కు జై కొట్టారు.**

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతా రాములు.**

**ఇన్చార్జిలకు ,అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ –:**
కొత్తగూడెం కార్పొరేషన్ లో బుధవారం ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం.రఘురాం రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు వివిధ డివిజన్లలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సరళని పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులకు పలు సూచనలు చేస్తూ పోల్ మేనేజ్మెంట్ పకడ్బందీగా ఉండాలని , లాస్ట్ వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించి ప్రచారాన్ని చేయాలని ఆయన వారికి సూచిస్తూ ఎప్పటికప్పుడు పోలింగ్ శాతాన్ని ఎంక్వయిరీ చేస్తూ అభ్యర్థులను అప్రమత్తం చేస్తూ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ పోరులో 'హస్తం' ప్రభంజనం.

## ఫలించిన ఎమ్మెల్యే విజయరమణారావు వ్యూహం.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్ ప్రతినిధి. ఫిబ్రవరి 11.**

(మహమ్మద్ యూసుఫ్ అలీ)



సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగియడంతో వెలువడుతున్న ఎగ్జిట్ పోల్స్ విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో సంచలనాన్ని సృష్టిస్తున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని మెజారిటీ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని క్షేత్రస్థాయి గణాంకాలు స్పష్టం చేస్తుండటంతో, పట్టణం పై హస్తం జెండా రెపరెపలాడటం ఖాయంగా కనిపిస్తోంది. ప్రజలు అత్యంత స్పష్టమైన తీర్పునిచ్చారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అద్భుత విజయానికి ప్రధాన కారకుడిగా ఎమ్మెల్యే విజయ రమణా రావు పేరు మారుమోగుతోంది. టికెట్ల కేటాయింపు ప్రక్రియ నుంచి అసమ్మతి సెగలు తగలకుండా రేబల్స్ ను బుజ్జగించి, పార్టీ శ్రేణులందరినీ ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ తో పాటు గెలుపు గుర్రాలపై ఒక నిర్దిష్టమైన వైఖరిని అవలంబిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంలో ఆయన విజయవంతమయ్యారు. ముఖ్యంగా ప్రచార పర్వంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నీ తానై వ్యవహరించడం, ప్రతి అడుగులోనూ తనదైన ముద్ర వేయడం సుల్తానాబాద్ ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంది. నిరంతరం పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రతి వార్డు సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. "కాంగ్రెస్ ను గెలిపించడం మీ బాధ్యత అయితే, అభివృద్ధి చేయడం నా బాధ్యత" అంటూ ఆయన ఇచ్చిన పిలుపు ఓటర్ల మనసు గెలుచుకుంది. గత రెండేళ్ల కాలంలో సుల్తానాబాద్ పట్టణ పరిధిలో జరిగిన మౌలిక సదుపాయాల కల్పనను, అభివృద్ధి పనులను కళ్లకు కట్టినట్లు వివరించడంతో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. పట్టణంలో జరిగిన రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల లబ్ధిదారులు పార్టీకి కవచంగా నిలబడ్డారు.

మరోవైపు, సుల్తానాబాద్లో కాంగ్రెస్ దూకుడుకు అడ్డుకట్ట వేయడంలోనూ, బలమైన ప్రత్యామ్నాయ అజెండాను ప్రజల ముందు ఉంచడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఇది కాంగ్రెస్ పార్టీకి అదనపు బలమైంది. ఎమ్మెల్యే అలుపెరగని కృషి, ప్రభుత్వ పథకాలను సామాన్యుడి దరికి చేర్చిన తీరు వెరసి ఈ మున్సిపల్ ఎన్నికలు రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచిగా మారాయి.

ఇదిలా ఉండగా పట్టణం పై పట్టు సాధించాలని చేసిన ప్రయత్నాలకు ప్రతిఫలంగా బి.జె.పి ఇక్కడ బోణి' కొడుతున్న సంకేతాలు కూడ వెలువడుతున్నాయి. ఏది ఏమైనా ప్రజల నాడీ ను అంత సులభంగా అంచనా వేయడం సాధ్యమయ్యే పని కాధు.కానీ ఇంత వరకు వెలువడిన ప్రజల అభిప్రాయాల మేరకు మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించ బోతుంది. అసలైన రిజల్టు కోసం కౌంటింగ్ వరకు వేచి చూడాల్సిందే

# ఉజ్వల యోజన గ్యాస్ సిలిండర్ ల పంపిణి..

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -11(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో
ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద నిరుపేద కుటుంబాలకు మంజూరు ఐనా ఉచిత గ్యాస్ సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్ లను గ్రామ పంచాయతీ 5వార్డు సభ్యులు బాధ నరేష్ ఆధ్వర్యంలో. గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు, స్థానిక బీజేపీ శ్రేణుల తో కలసి లబ్ధిదారులకు అందచేసారు ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఉజ్వల పథకంలో భాగంగా గ్రామంలో 22 గ్యాస్ సిలిండర్ పంపిణీ చేశామని నరేష్ తెలిపారు, గ్రామంలో రేషన్ కార్డు ఉండి గ్యాస్ సిలిండర్ లేని వారు ఎవరైనా ఉంటే అర్హులైనటువంటి అందరికీ ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ అందే విధంగా చూస్తామని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ తీసుకెళ్లి రాబోవు రోజుల్లో తెలంగాణ గడ్డమీద కాషాయ జెండా ఎగురావేస్తామని సందర్భంగా పేర్కొన్నారు,ఈ
కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీకొడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు చీకోడ్ గ్రామ ప్రజల తరపున నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి



చికోడు ఊరడి రాజు యాదవ్ పిట్ల ఎల్లం బిజెపి సీనియర్ నాయకులు చర్లపల్లి సుధాకర్ రెడ్డి చీకోడ్ తొమ్మిదవ వార్డు సభ్యులు గున్నాల వెంకట్ స్వామి గౌడ్ బీజేవైఎం నాయకులు గున్నాల సాయి గౌడ్ పుట్ట అమర్ బోయలింగం మాజీ ఎంపీటీసీ సభ్యులు కొప్పు లక్ష్మణ్, కరెడ్ల సంజీవరెడ్డి గ్యాస్ లబ్ధిదారులు ఓనాజీపేట గీత బొమ్మెన కొత్తకొండ అనూష శిరీష రజిత, దివ్య సౌమ్య సౌందర్య కొప్పు కవిత పడిగే నందిని తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు



## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -11(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండలం గన్నేవారి పల్లి గ్రామం లో వచ్చే వేసవి కాలం లో త్రాగు నీటి సమస్య రాకుండ ముందస్తు ప్రణాళిక లో భాగంగా సంబంధిత అధికారులు ర బుధవారం గన్నేవారి పల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ రేసు రఘు తో కలసి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో కలసి గ్రామం లో పలుచోట్ల బోర్ల ను పరిశీలించారు. గ్రామం లో నీటి పై ఉన్న అంశాలు సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకచ్చారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ రాజు తో పాటు పంచాయతీ పాలక వర్గం పాల్గొన్నారు

## కార్పొరేషన్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నా కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ.

ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకోవలని పిలువు.



**భద్రద్రి కొత్తగూడెం / కొత్తగూడెం /ఫిబ్రవరి 11/అక్షరం న్యూస్ –:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ కుటుంబం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సమేతంగా 15వ డివిజన్ పోలింగ్ బూత్ నంబర్.48లో ఓటు వేశారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారితో పాటు కుమారులు కాపు జినిత్, కాపు నవనీత్ ఓటేశారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -11(అక్షరం న్యూస్ )**
ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ముస్తాబాద్ కేడిసిసి బ్యాంకు మేనేజర్ సురభి ప్రవీణ్ రావు అన్నారు బుధవారం వారి అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో
కె వై సి కి సంబందించిన గోడ ప్రతిని విడుదల చేశారు.నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలు , మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలను వివరించారు. యువత, మహిళలు, రైతులు తక్కువ వడ్డీతో అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు బ్యాంకులలో అందుబాటు ఉన్న సౌభాగ్య ఫిక్స్ డిపాజిట్ పై మహిళల కు, సీనియర్ సిటిజనులకు 333రోజుల కు 8.50శాతం వడ్డీ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఖాతా దారులు, ఆయా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ కు క్షేమపణలు చెప్పాలి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి,-11(అక్షరం న్యూస్ )**
కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ పై అహకారపూరితంగా అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ.... వెంటనే కేటీఆర్ కు క్షేమపణలు చెప్పాలని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెట రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీ ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామిలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేటీఆర్ గ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి సాధించుకున్న రాష్ట్రంలో ఐటీ మంత్రిగా దేశంలోనే పేరుగాంచిన గొప్ప నాయకుడని, వారిపై అసభ్యంగా మాట్లాడటం సరికాదని అన్నారు.
దయాకర్ దళిత సమాజం నుండి ఎమ్మెల్సీగా ఉండి గతంలో కేసీఆర్ ఇచ్చిన దళిత బంధును కాంగ్రెస్ ప్రభుత్వం బంధు చేస్తే ఒక్కనాడు కూడా నో రువిప్పలేదని, ఏద్దేవా చేశారు. దళిత సమాజం అభివృద్ధి కొరకుగాని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి గురించిగాని నిధులు కావాలని అడగని నాయకుడు అద్దంకి అని అన్నారు. ఈ సమావేశం లో ముక్క మల్లయ్య, యండి. జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్లాటినం జూబ్లీ కర పత్రం ఆవిష్కరణ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -11(అక్షరం న్యూస్ )**
మన ఊరు! మన బడి! మన బాధ్యత!గా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని (1950--2026) సూచిస్తూ, ప్లాటినం జూబ్లీ కర పత్రం ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ వేడుకలో భాగంగా పాఠశాల విద్యా నైపుణ్యం, మైలురాళ్లను గుర్తుచేసుకుంటూ, నూతన వసతుల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాలు, విశిష్ట అతిథుల భాగస్వామ్యంతో ప్లాటినం జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు75 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎందరో మేధావులను అందించింది అన్నారుఏ పాఠశాల లో లేని విధంగా పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల బ్యాంకు ఏర్పటు చేస్తున్నట్లు తెలిపారు పాఠశాల ప్లాటినం జూబ్లీ
75వ వార్షికోత్సవ వేడుకలలో! పోతుగల్ స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు,
గ్రామస్తులు, యువకులు ఉత్సాహవంతులు! అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పిలుపునిచ్చారు ఈ ఆవిష్కరణ లోతోట ధర్మేందర్, జంగరాజు, వరి వెంకటేష్, శ్రీనివాస్, ప్రశాంత్, నర్సయ్య, కోత్వాల్ శ్రీనివాస్, వీరయ్య, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు..



# మున్సిపల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్





## ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియపై ఆరా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీపీసీ లోనీ ప్రభుత్వ హైస్కూల్,టీటీఎస్, మంచిర్యాల పట్టణంలోని ఆర్బీహెచ్‌వీ, క్రిస్ట్ స్కూల్ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, భద్రతాచర్యలు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం కల్పించిన ప్రత్యేక సదుపాయాలను కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా కొనసాగుతోందా అనే అంశంపై కమిషనర్ ప్రత్యక్షంగా ఆరా తీసి, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఓటర్లతో కూడా మాట్లాడి,ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీస్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ఎన్నికల శాంతి భద్రతల కోసం పూర్తి స్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు,ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు,ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీని సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసిఫ్రబవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ గోదావరి ఖని కార్యాలయంలో ప్రాంతీయ కమిషనర్ హరి పచౌరీ ఈ నెల చివర్లో రిటైర్డ్ కాబోతున్నందువలన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఆయన చేసిన సేవలను గుర్తించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు జ్ఞాపిక బహుకరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

.

ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ హరి పచౌరీ సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన పెన్షన్, జీవిత భాగస్వామి కి లభించే వితంతువు పెన్షన్,రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను త్వరగా జారీ చేయడం లో ముందంజలో ఉండి ఆదర్శంగా నిలిచారని, పెన్షన్ ఆగిపోతే ఎందుకు ఆగిపోయిందో రిటైర్డ్ ఉద్యోగులకు తెలియజేయడం,ఎస్ బి ఐ నోడల్ బ్యాంక్ ధన్ బాద్ వారితో సంప్రదించి వారికి పెన్షన్ జారీ చేయడం లో చొరవ చూపుతూ అందరి మన్ననలు పొందినారని, ఆయన సేవలు మరువలేనివని తెలిపారు,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సి.కేర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ సేవలు ప్రవేశపెట్టినారు. ప్రయాస్ కార్యక్రమాలను, సింగరేణిలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపులు నిర్వహించి జీవన్ ప్రమాణ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ ఎలా సమర్పించాలో తెలియ జేసే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేశారని, కనీస పెన్షన్ రూ.350 నుంచి రూ.1000 సింగరేణిలోఅమలు పరిచేందుకు కృషి చేశారని,పెండింగ్ సమస్యల గురించి సంప్రదించిన వెంటనే సలహాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఉద్యోగికి విరమణ పొందక తప్పదని, ఆయన శేష జీవితం ఆరోగ్య,సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు భవిష్యత్తు లో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ సంబంధిత సమస్యలను వెనువెంటనే పరిష్కరించి ఆదుకోవాలని అధికారులను, సిబ్బందిని వేడుకున్నారు. చివర్లో హరి పచౌరీ మాట్లాడుతూ ఈ జీవితం నాకు ఎంతో నేర్పిందని, కోల్ పెన్షనర్ల కోసం నా జీవితం అర్పించినానని



ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,సీఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కె.గోవర్ధన్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్ళబండి రాజన్న,సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు టి.కమలాకర్ రావు, ఎల్.సత్యనారాయణ,కృష్ణా రెడ్డి, ఇతర సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది రమేష్ కుమార్, మనోహర్, శ్యాము, చక్రవర్తి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కోలాహలంగా ముగిసిన ఎన్నికలు..

### సందడి సందడిగా మారిన పోలింగ్ బూతులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని 59 డివిజన్లో బుధవారం ఎన్నికలు కోలహలంగా పండగ వాతావరణం లో జరిగాయి. గోదావరిఖని ఎన్టిపిసి ఎఫ్ సి ఐ రామగుండం 8వ కాలనీ, పోతన కాలనీ ఎలకలపల్లి గేట్ లింగాపూర్ పాత రామగుండం మల్యాలపల్లి ప్రాంతాల్లో వివిధ పోలింగ్ బూత్లో ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. మున్సిపల్ డివిజన్లో నుంచి పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను మానిటరింగ్ చేశారు. పోలింగ్ బూతుల వద్ద రోడ్లపై ఆయా డివిజన్లో అభ్యర్థులకు వివిధ పార్టీల నాయకులు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ కనిపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ బూత్ల వద్ద ప్రచారం చేసిన వారికి అభ్యర్థులు డబ్బులు ఇచ్చారు . పోలింగ్ బూత్ ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. వృద్ధులను వికలాంగులను వీల్ చైర్ లలో పోలింగ్ బూతుల వద్ద ఓటు వేయడానికి అందరూ సహకరించారు.



## మున్సిపల్ ఎన్నికలను పర్యవేక్షించిన పురపాలక శాఖ జాయింట్ డైరెక్టర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జగిత్యాల , మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లా ల మునిసిపల్ ఎన్నికల పర్యవేక్షణ అధికారి, పురపాలక పరిపాలనా శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి బుధవారం రామగుండం సశీదర్శించారు.

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ,రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు రామగుండం నగర పాలక సంస్థ చేసిన ఏర్పాట్లను ఆయనకు వివరించారు. ఎలక్షన్ మెటీరియల్ రిసెప్షన్ కౌంటర్ తో పాటు ఎన్ టి పి సి టౌన్ షిప్ లోని సెయింట్ కేర్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రశీ, ఓట్ల లెక్కింపు కేంద్రమైన గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి వి రామన్, ఎ సి పి శ్రీహరి, టి పి ఎస్ నవీన్ తదితరులు ఉన్నారు.




## ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం... పోలింగ్ కేంద్రాలలో పోలీసుల మానవీయత ప్రశంసనీయం








**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించిన పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు, మహిళలు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం, భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షితంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శిం

## రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు








**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు రామగుండంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మిస్ ఆసియా ఇంటర్నేషనల్ ఇండియన్ హ్యాండ్లూమ్ బ్రాండ్ అంబాసిడర్ రష్మీ ఠాకూర్ బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 24వ డివిజన్ ఎన్టిపిసిలో లో తమ ఓటు వేశారు. గౌతమి నగర్ లో మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, తిలక్ నగర్ లో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఓటు హక్కు వినియోగించుకు



## భవన నిర్మాణ కార్మికుడుకి ఘన నివాళులు

**-మృతుని కుటుంబానికి పలువురి పరామర్శ**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)ఫిబ్రవరి 11: రఘునాథపల్లికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కొంగరి రాజు(53) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. పార్థీవ దేహానికి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమ రయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కు టుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బొమ్మర్ల యాకయ్య, గుండా ఎల్లయ్య, చెరుకు రాజు, కందుల గణేష్, రాములు, శ్రీనివాస్, కొండయ్య, రజనీకాంత్, శాగ రవి తదితరులు పాల్గొన్నారు



# సావిత్రిబాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో

## సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వడ్డెబోయిన ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ పిబ్రవరి 10 (అక్షరం న్యూస్)

నాలుగు శతాబ్దాల క్రితం భావసార్ క్షత్రియ పూర్వీకులు స్థిర నివాసం చేసుకొని కుటుంబాలు జనాభా రీత్యా తక్కువ స్థాయి లో ఉండటం వలన ఇతర వర్గాలతో స్నేహ భావం ఉండాలి అని ఐక్యత క్రమశిక్షణతో పాటు వివాదములు పరిష్కరించుకోవాలి అని భావించి రంగ్రేజ్ పంచాయతీ ఏర్పాటు చేసుకొని మన నగర స్థాయి ఇంకా పురోభివృద్ధి చెంది పూర్వీకుల కృషి ఫలితమే నేడు రంగ్రేజ్ భావసార్ క్షత్రియ సమాజం వారు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తూన్నారు బిట్రీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటం లో ఆ రోజులలో భావసార్లు పాల్గొని స్వతంత్ర సమరయోధులుగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన మాట్లాడుతూ అళనే వెంకటేశ్వర్లు సావిత్రిబాయి ట్రస్ట్ ఏర్పాటు చేసి భావసార్ క్షత్రియ సమాజం కు సేవలు చేసిన వారి కుటుంబాలలో ఆనందం ఉత్సాహం కలగచేసినవారం అవుతాం అని మండలికి మందిరమునకు విశేషంగా ప్రచారం చేసి విరాళాలు సేకరించి నవరాత్రి ఉత్సవాలలో మంగళ వాయిద్యాలతో దశావతారాలు పూల అలంకరణాలు భావసార్ మహిళల కృషి ఫలితమే అని అన్నారు విద్యలో మెరిట్ మార్కులు పొంది ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు ఇవ్వటం ఖమ్మం నగరానికి దిక్సూచి అని అన్నారు నా వంతు గా భావసార్ క్షత్రియ మండలి వారికి ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్థానని తెలిపారు అనంతరం భావసార్ క్షత్రియ మండలి సమాజ్ భూషణ్ ముదులఘుర్ ఈశ్వలింగం కి వడ్డెబోయిన నరసింహ రావు సన్మానం చేశారు భావసార్ క్షత్రియ మండలి ఆధ్వర్యంలో వడ్డెబోయిన నరసింహారావుని ఘనంగా సత్కారించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ భావసార్ క్షత్రియ సభ్యులు వివిధ జిల్లాలు కర్నూలు మిరియాలగూడ కు చెందిన పెద్దలకు అళనే నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ భోక్రే నాగేందర్ భోక్రే దయానంద్ గుజ్జరు తిరుపతి గుజ్జరు శ్రీనివాస్ రావు గుజ్జరు ఏడుకొండలు గోజే వీరన్న మహిళలలు అళనే రాధ పార్వతి గుజ్జరు గీతబాయి గుజ్జరు గోపి బాయి ముదులఘుర్ రాధ అళనే వీరబాయి 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధాకృష్ణ రాకొండే కృష్ణ గోజే వీరన్న గుజ్జరు రవి ఎలాగందుల శ్రీను గోజే సుమంత్ క్షీరసాగర్ నాగేందర్ కటారే శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆర్.టి.ఐ కమిషనర్ ...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11( అక్షరం న్యూస్)

సమాచార హక్కు చట్టం ఆర్.టి.ఐ అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర కమిషనర్ పి వి శ్రీనివాస్ రావు ఖమ్మం ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్ ఎస్ పి క్యాంపు లో ఉన్న సర్కిల్ త్రీ ఇరిగేషన్ కార్యాలయం, పాత బస్సు స్టాండ్ సమీపం లోని ఖమ్మం ఆర్ డి ఓ కార్యాలయాలలో తనిఖీలు నిర్వహించి ఆర్ టి ఐ రికార్డు లను పరిశీలించారు.. ఇరిగేషన్ కార్యాలయాలయంలో ఆర్టిఐ చట్టం ప్రకారం 4(1) బి కింద పదిహేడు అంశాలతో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆర్ టి ఐ చట్టం ప్రకారం క్రింద రికార్డు లను సరిగ్గా నిర్వహించకపోవడం పై ఆసంతృప్తి వ్యక్తం చేశారు.. ఆర్ డి ఓ కార్యాలయం లో ఆర్ టి ఓ రికార్డులను పరిశీలించారు. 4(1) బి ప్రకారం పదిహేడు అంశాల తో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.



# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..
- జిల్లాలోని 5 మునిసిపాలిటీలలో మొత్తం
- పోలింగ్ 82.50 శాతం నమోదు..
- ఏదులాపురం మునిసిపల్ లోని పోలింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి మునిసిపల్ ఎన్నికల పోలింగ్ సరళిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్)

మునిసిపల్ ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 5 మున్సిపాలిటీలలోని 116 వార్డులకు జరిగిన పోలింగ్ లో మొత్తం 82.50 శాతం ఓటింగ్ నమోదైందని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 15.37 శాతం, 11 గంటల వరకు 37.10 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 59.41 శాతం పోలింగ్ నమోదైందని, సాయంత్రం 3 గంటల వరకు 72.93 శాతం పోలింగ్ నమోదైందని, 5 గంటల వరకు 82.30 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, మొత్తంగా ఖమ్మం జిల్లాలో 1,41,875 మంది ఓటర్లకు గాను 117043 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోగా, ఇందులో 55,506 మంది పురుష ఓటర్లు, 61,520 మంది మహిళా ఓటర్లు, 17 మంది ఇతరులు ఉన్నారు. మొత్తంగా జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 82.50 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. పోలింగ్ జరిగిన ఏదులాపురం మున్సిపాలిటీలో 85.45 శాతం, వైరా మున్సిపాలిటీలో 83.71 శాతం, సత్తుపల్లి మున్సిపాలిటీలో 77.81 శాతం, కల్లూరు మున్సిపాలిటీలో 87.08 శాతం,

మధిర మున్సిపాలిటీలో 78.19 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కలెక్టరెట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పురపాలక ఎన్నికల్లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను తనిఖీ చేసి ఓటింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎన్నికల సాధారణ పరిశీలకులు పవన్ కుమార్ కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ లో డిఆర్ఓ పద్మశ్రీ, సిపిఓ శ్రీనివాస్, టెక్నీకల్ మేనేజర్ హనుమా చారి, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.







## 13న రవాణా శాఖ సేవలు బంద్...

- వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి..
- జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్)

ఈనెల 13న, రవాణా శాఖ సిబ్బంది వాహన్ పోర్టల్ పై శిక్షణ కొరకు నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా ఖమ్మం రవాణా శాఖ సిబ్బందిని, వైరా ఆర్టీఏ కార్యాలయంలో ఈ నెల 13న ఎటువంటి సేవలు అందుబాటులో ఉండవు, ఖమ్మం, సత్తుపల్లి ఆర్టిఏ కార్యాలయంలో పాక్షికంగా సేవలు అందుబాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు, కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకునే వినియోగదారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా డివిజన్‌లోని తొలిసారి తమ ఓటు హక్కును యువతీ యువకులు ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిదని, ప్రతి పౌరుడు తప్పనిసరిగా తన ఓటు హక్కునువినియోగించుకోవాలని వారు కోరారు.






## బెల్లంపల్లిలో దొంగ ఓట్ల కలకలం.. అధికారులకు బీజేపీ అభ్యర్థి ఫిర్యాదు

- ఓటర్లను మభ్యపెడుతూ డబ్బులు, చిట్టీల పంపిణీ: కోడి రమేష్
- నిబంధనలు ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బీజేపీ

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ –

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా 29వ వార్డులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార పార్టీ అభ్యర్థి దొంగ ఓట్లు వేయించడమే కాకుండా, ఓటర్లను మభ్యపెట్టేందుకు దారుణమైన అక్రమాలకు పాల్పడుతున్నారని బీజేపీ అభ్యర్థి కోడి రమేష్ ఆరోపించారు. బుధవారం జరిగిన పోలింగ్ సందర్భంగా కోడి రమేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థి రాజు లాల్ యాదవ్ ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. "కారు గుర్తుకే ఓటేయండి" అని ముద్రించిన పాంప్లెట్లపై ఓటర్లను మభ్యపెట్టేందుకు రహస్య నంబర్లు రాసి, దారి వెంట వెళ్లే వారికి ఆ చిట్టీలు ఇస్తూ నగదు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. సింబల్ ఉన్న పాంప్లెట్లను ఇస్తూ ప్రచారం చేయడం మరియు డబ్బులు పంచడం చట్టరీత్యా నేరమని ఆయన గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను తీసుకువచ్చి 57, 58 పోలింగ్ బూతుల్లో దొంగ ఓట్లు వేయిస్తున్నారని, దీనిపై ఇప్పటికే అధికారులకు సమాచారం ఇచ్చామని రమేష్ తెలిపారు. అసత్య ప్రచారాలు, అక్రమ మార్గాల్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించినందున ఆ అభ్యర్థి ఎన్నికను చెల్లకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాలతో 29వ వార్డు పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు.





# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

- **జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ –

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని ఒక మున్సిపల్ కార్పొరేషన్, నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ వ్యవస్థ ద్వారా మున్సిపాలిటీలలో కొనసాగుతున్న ఓటింగ్ ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రాంతంలోని అల్ఫోన్జా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. నిర్ణీత సమయంలోగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా బూత్ స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని సూచించారు. సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ కేంద్ర గేట్లు మూసివేసి, ఆ సమయానికి లోపల ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు 36 కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జోనల్, నోడల్ అధికారులు, పి.ఓలు, ఎ.పి.ఓలు, ఓ.పి.ఓలు, వీడియో, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్



తదితర సిబ్బందిని నియమించి వారికి తగిన శిక్షణ అందించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మందికి మించకుండా ఓటర్లను కేటాయించడం ద్వారా సౌకర్యవంతమైన ఓటింగ్ వాతావరణం కల్పించినట్లు చెప్పారు. త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

- **తుది పోలింగ్ శాతం 73.60% నమోదు : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ –

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపాలిటీలకు సంబంధించిన 2వ సాధారణ ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మరియు ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 106 వార్డులకు పోలింగ్ నిర్వహించబడింది. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా కొనసాగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,85,348 మంది ఓటర్లలో 1,36,423 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 73.60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. పురుష ఓటర్లలో 73.70 శాతం,



మహిళా ఓటర్లలో 73.51 శాతం, ఇతర వర్గాల్లో 78.95 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందకరమని కలెక్టర్ అన్నారు. మున్సిపాలిటీ వారీగా పరిశీలిస్తే అశ్వరావుపేట మున్సిపాలిటీలో 16,830 మంది ఓటర్లలో 12,849 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 76.28 శాతం పోలింగ్ నమోదు కాగా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1,34,775 మంది ఓటర్లలో 1,00,453 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 74.53 శాతం పోలింగ్ నమోదైంది. ఇల్లందు మున్సిపాలిటీలో 33,723 మంది ఓటర్లలో 23,121 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 68.56 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిందని, పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రాల వద్ద క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికార యంత్రాంగం, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలందరికీ జిల్లా ఎన్నికల అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ –

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం వ లం



పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కొత్తగూడెం, ఇల్లందు అశ్వరావుపేటలలోని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళని పరిశీలించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇల్లందులో స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తును పరిశీలించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.



## 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ఉంద్రు వరలక్ష్మి ఎన్నికల సరళిని పరిశీలించిన మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకని జైపాల్, కోసూరి శ్రీను..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 20వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థిని ఉంద్రు వరలక్ష్మి ఓటింగ్ సరళిని వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకని జైపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరి శ్రీనివాసరావు వారు పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు ఉన్నారు.



## ముగిసిన మున్సిపల్ పోలింగ్: మంచిర్యాల జిల్లాలో 68.60 శాతం నమోదు

మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్–

మంచిర్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు బుధవారం నిర్వహించిన సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎన్నికల యంత్రాంగం విడుదల చేసిన గణాంకాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా సగటున 68.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో లక్సెట్టిపేటలో అత్యధికంగా 76.80 శాతం పోలింగ్ నమోదవగా, చెన్నూర్‌లో 75.85 శాతం, బెల్లంపల్లిలో 74.86 శాతం, క్యాతనపల్లిలో 71.87 శాతం, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో 64.90 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,01,875 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 68.61 శాతం, మహిళలు 68.59 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల సమయానికి 11.18 శాతంగా ఉన్న పోలింగ్ శాతం, మధ్యాహ్నం 1 గంటకు 44.15 శాతానికి చేరుకోగా, సాయంత్రం 5 గంటల నాటికి 68.60 శాతానికి చేరుకుంది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, ఎన్నికల సిబ్బంది పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సంబంధిత స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రపరిచారు. ఈ నెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారు.

## ఏదులా పురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసి చేస్తుంది..

- **కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /వైరా 11 (అక్షరం న్యూస్)

ఏదులా పురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను జోస్యం చెప్పారు. రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజవర్గం లో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేద ప్రజలకు ప్రజా పభుత్వం లో పథకాలు అందుతున్నాయని సొంత ఇంటికల ఇందిరమ్మ ఇళ్ల తో నెరవేర్చారని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి విశ్వాసం తో ఉన్నారని వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ నేతృత్వం లో వైరా మున్సిపాలిటీ లో కాంగ్రెస్ కైవసం పక్కా అని తెలిపారు. ఖమ్మం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు కాంగ్రెస్ వశం చేసుకుంటుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటువేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ కోసం పని చేసిన కార్యకర్త కు నాయకులకు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పోలీస్ బందోబస్త్ ను పర్యవేక్షిస్తున్న అడిషనల్ డీసీపీ లాడఅర్డర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (లా డఆర్డర్) ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. పల్లిపాడు లో ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## కార్పొరేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం /
కొత్తగూడెం / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ – : కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. 26వ డివిజన్ పరిధిలో ఓటు ఉన్న ఆయన సింగరేణి స్కూల్లో తన ఓటును వేశారు. సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఉదయం నుంచి అన్ని పోలింగ్ బూతుల సమీపంలో పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ వ్యాప్తంగా 36కు పైగా స్థానాల్లో సిపిఐ విజయం సాధిస్తుందని ఆశాషాభావాన్ని వ్యక్తం చేశారు. రామవరం ఏరియాలోని పోలింగ్ బూతతుల వద్ద పోలీసులు అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుండడంతో ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. అంతేగాక ఒకానొకు దశలో సిపిఐ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకోవడంతో అది తీవ్ర రూపం దాల్చకుండా అయన తనదైన శైలిలో వ్యవహరించారు.




# 36 కి పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలు ఖాయం

- కూనంనేని ధీమా.
- కొత్తగూడెం కార్పొరేషన్ పై ఎగిరేది కంకి-కొడవలే!
- అధికార గర్వాన్ని అణచివేసిన ఓటరు..సిపిఐ అభ్యర్థుల గెలుపు తథ్యం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.





భద్రాద్రి కొత్తగూడెం /
కొత్తగూడెం / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ – : కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజా పక్షాన పోరాడుతున్న సిపిఐ అభ్యర్థుల విజయం ఖాయమని, 36కు పైగా డివిజన్లలో ఎర్రజెండా రెపరెపలాడబోతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ఎన్నికల సరళిని ఆయన 60 డివిజన్ల వ్యాప్తంగా పర్యటించి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లు ఎంతో చైతన్యవంతంగా పాల్గొన్నారని, సిపిఐ ఎన్నికల గుర్తు కంకి–కొడవలికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ఉత్సాహం చూస్తుంటే సిపిఐ అభ్యర్థుల మెజారిటీ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అధికార పక్షానికి బుద్ధి చెప్పిన ఓటరు : ఎన్నికల సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఓటర్లను ప్రభావితం చేయాలని చూశారని కూనంనేని విమర్శించారు. అక్కడక్కడ పోలీసుల తీరు వల్ల చిన్నపాటి అసంతృప్తికర సంఘటనలు ఎదురైనప్పటికీ, ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కు ను వినియోగించు కున్నారని





చెప్పారు. అధికార పక్ష ప్రలోభాలను కాదని, ప్రజా సమస్యలపై నిలబడే సిపిఐకే ఓటర్లు పట్టం కట్టారని ఆయన విశ్లేషించారు. యంత్రాంగానికి అభినందనలు : ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగేలా కృషి చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజు కి కూనంనేని అభినందనలు తెలిపారు. రెండు రోజుల్లో జరగబోయే ఓట్ల లెక్కింపులో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడవుతుందని, కొత్తగూడెం అభివృద్ధిలో సిపిఐ కీలక పాత్ర పోషించబోతోందని ఆయన స్పష్టం చేశారు.

## నూతనకల్ శివాలయంలో అన్నదానం...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11 /తల్లాడ (అక్షరం న్యూస్)
తల్లాడ మండల పరిధిలోని నూతనకల్‌గ్రామానికి చెందిన అనుమోలు రామారావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. శివాలయం నందు 15 -2-2026 నాడు అన్నదానం కార్యక్రమం అనమోలు రామారావు నిర్వహిస్తున్నారని భక్తులు చుట్టుపక్కల ప్రాంత ప్రజలందరూ పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి. కల్యాణపు వెంకటయ్య.వీరబాబు. మధు. నాగేశ్వరావు

## ఐ పి ర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ కు సమాచార హక్కు రక్షణ చట్టం డైరీ అందచేసిన చెట్టబోయిన విద్యాసాగర్



హైదరాబాద్ / ఫిబ్రవరి 11 /అక్షరం న్యూస్ –:
సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక ని కలిసి సమాచార హక్కు రక్షణ చట్టం (2005) నూతన సంవత్సర 2026 డైరీ నీ అందజేయడం జరిగింది. తదనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో సమాచార హక్కు రక్షణ చట్టం గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి అని ప్రతి సామాన్యునికి సహచార హక్కుల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెట్టబోయిన విద్యాసాగర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్ మరియు వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# పెద్దపల్లి మున్సిపాలిటీలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





- **73.34 శాతం పోలింగ్ నమోదు**

పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 11 అక్షరం న్యూస్;
పెద్దపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. 36 వార్డులు, 74 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన ఈ



ఎన్నికల్లో మొత్తం 73.34 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం.మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 43,859 మంది ఓటర్లు ఉండగా, అందులో 32,201 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుష ఓటర్లలో 72.81 శాతం, మహిళా ఓటర్లలో 73.57 శాతం పోలింగ్ నమోదైంది. మహిళల పోలింగ్ శాతం పురుషుల కంటే స్వల్పంగా ఎక్కువగా ఉండటం విశేషం. మొత్తం ఓటర్లలో పురుషులు 21,680, మహిళలు 22,177, ఇతరులు 2 మంది ఉండగా, పోలింగ్ రోజున పురుషులు 15,800, మహిళలు 16,318, ఇతరులు 2 మంది ఓట్లు వేశారు.



పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఓటర్ల సందడి కనిపించింది. ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. పెద్దపల్లి జెసిపి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, సీఐలు ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, పురుషోత్తం, ఎస్సైలు లక్ష్మణరావు, శ్రీనివాస్, మల్లేష్ తదితర పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించారు.ఎలాంటి అనుమానాస్పద ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించడంతో, పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిశాయని అధికారులు తెలిపారు.

## 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ముళ్లపాటి విజయలక్ష్మి ఎన్నికల సరళిని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11 /వైరా (అక్షరం న్యూస్)
వైరా మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా
13వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి సీతారాములు ఓటింగ్ సరళిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ పరిశీలించారు. ఆయన వెంట



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా జనార్ధన్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాజీ ముళ్లపాటి సీతారాములు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# వైరా మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం కాయం..

- **వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 11 వైరా (అక్షరం న్యూస్)

మున్సిపల్ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరేయటం ఖాయమని ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జండా ఎగరవేయటం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్కు పట్టం కట్టారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు సారధ్యంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు పేదల కోసం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు ఉచిత విద్యుత్ రైతులకు రుణమాఫీ రైతుబంధు పథకం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణలో జరిగే మున్సిపల్ కార్పొరేషన్లు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ 20 వార్డులకు 20 కాంగ్రెస్ గెలుచుకు తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి డాక్టర్ కాపా మురళీకృష్ణ కౌన్సిలర్ అభ్యర్థులు డాక్టర్ చంద్రకళ మిట్టపల్లి రాఘవరావు పాల్గొన్నారు.









# ప్రజాస్వామ్యమా... నీ జాడ ఎక్కడ!?

- **డబ్బు--బెదిరింపుల నడుమ తారుమారైన పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు**

దొమ్మటి రాజేష్ పెద్దపల్లి ప్రతినిధి;

ప్రజాస్వామ్యానికి పండుగగా చెప్పుకునే ఎన్నికలు...

ఈసారి పెద్దపల్లి జిల్లాలో మాత్రం అనేక ప్రశ్నలకు కేంద్రంగా మారాయి. ఓటు విలువపై, ఎన్నికల నిర్వహణపై, అధికార యంత్రాంగ పాత్రపై చర్చలు జోరుగా సాగుతున్నాయి.

### ఎన్నికలంటే డబ్బేనా..? సేవ మాటలకేనా..?


ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి, ప్రజాసేవ కంటే డబ్బు బలం ప్రధాన పాత్ర పోషిస్తున్నదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రిజర్వేషన్లు ఉన్నా సామాన్యుడికి రాజ్యాధికారం దక్కడం కష్టమవుతోందన్న వాదన ముందుకు వస్తోంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం పెరిగిపోయి, స్థానిక సమస్యలు పక్కకు నెట్టబడుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఓటు అడగలేదని కొందరు... డబ్బులు ఇవ్వలేదని మరికొందరు

ఈ ఎన్నికల్లో ఓటర్ల ప్రవర్తన కూడా చర్చనీయాంశంగా మారింది.

తమను ఓటు అడగలేదని కొందరు, డబ్బులు ఇవ్వడం లేదని మరికొందరు పోలింగ్‌కు వెళ్లకపోవడం విశేషంగా కనిపించింది. డబ్బు ఇవ్వకపోతే ఓటు వేయనన్న భావన కొన్నిచోట్ల బహిరంగంగానే వ్యక్తమైంది.

### పక్కింటికి ఇచ్చారు... మాకెందుకు ఇవ్వలేదంటూ నిందలు




కొన్ని వార్డుల్లో పక్కపక్క ఇళ్లలో డబ్బులు ఇచ్చి, తమకు ఇవ్వలేదని అభ్యర్థులను లేదా వారి అనుచరులను ఓటర్లు నిలదీయడం కనిపించింది. డబ్బు పంపిణీలో వివక్ష చూపారన్న ఆరోపణలతో నిరాశ, నిస్పృహ వ్యక్తమైంది. ఇది ప్రజాస్వామ్యంపై ఓటర్ల నమ్మకం ఎంతగా దెబ్బతిన్నదో సూచిస్తోంది.

### 'అయ్యో రాత్రి ఇవ్వలేకపోయాం'... పోలింగ్ కేంద్రాల వద్దే పంపిణీ

కొన్నిచోట్ల అయితే మరింత ఆందోళనకర పరిస్థితులు చోటు చేసుకున్నాయి."అయ్యో... రాత్రి ఇవ్వలేకపోయాం" అంటూ పోలింగ్‌కు వచ్చిన ఓటర్లకు పోలింగ్ కేంద్రాలకు సమీపంలోనే డబ్బులు పంపిణీ చేయడం గమనార్హం. ఎన్నికల నిబంధనలకు ఇది స్పష్టమైన ఉల్లంఘనగా ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

### అధికారులు చూసిచూడనట్టా..?



ఇంత జరుగుతున్నా ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగం చూసిచూడట్టు వ్యవహరించడమే చర్చనీయాంశంగా మారింది. అన్ని వార్డుల్లో డబ్బుల పంపిణీ జరిగినప్పటికీ, కొన్నిచోట్ల మాత్రమే డబ్బులు పంపుతున్న వారిని పోలీసులు పట్టుకోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

### డబ్బు--మద్యం పంపిణీ బహిరంగ రహస్యమే

పెద్దపల్లి జిల్లాలో విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ జరిగిన విషయం బహిరంగ రహస్యమేనని రాజకీయ వర్గాలు, ఓటర్లు అంటున్నారు. అయినప్పటికీ చర్యలు మాత్రం ఎంపిక చేసిన ప్రాంతాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అస్తవ్యస్తమైన వార్డుల విభజన... ఓటర్ల గందరగోళం

అస్తవ్యస్తంగా జరిగిన వార్డుల విభజన ఎన్నికల గందరగోళాన్ని మరింత పెంచింది. ఒకరికి మూడు చోట్ల




ఓటు హక్కు ఉండటం, ఏళ్లుగా ప్రాంతం విడిచి వెళ్లిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఓటు ఒకచోట ఉండి ఓటరు మరోచోట ఉండడం వంటి లోపాలు అభ్యర్థులను కూడా ఇబ్బందులకు గురి చేశాయి.

### విదేశాల్లో ఉన్నవారి నిరాసక్తత... చనిపోయినవారి ఓట్లు

విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓటర్లు పోలింగ్‌కు రావడానికి ఆసక్తి చూపకపోవడం ఒకవైపు కాగా, చనిపోయిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగడం మరోవైపు విమర్శలకు దారి తీసింది. రిజర్వేషన్ల కేటాయింపుల్లోనూ తారుమారైన పరిస్థితులు అభ్యర్థుల్లో అసంతృప్తిని పెంచాయి.

### ప్రశాంతమేనా..? ప్రశ్నల మధ్య పోలింగ్

అన్ని విమర్శల మధ్య పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అధికారులు ప్రకటించినా... ప్రజాస్వామ్య నాణ్యతపై మాత్రం పెద్ద ప్రశ్నార్థకమే మిగిలింది. ఓటు విలువ కాపాడాల్సిన బాధ్యత ఎవరిది..? ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడానికేనా..? లేక ఓటుకు గౌరవం ఉండాలా..? అన్న ప్రశ్నలు పెద్దపల్లి జిల్లాలో మారుమోగుతున్నాయి.



## రామగుండం నగరపాలక సంస్థలో 69.32 శాతం పోలింగ్..

- **ఓట్లు వేసిన ఒక లక్ష 24 వేల 520 మంది**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగరపాలక సంస్థ పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. 272 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 69.32 శాతశీ పోలింగ్ నమోదైంది. ఇందులో 59 డివిజన్లలో మొత్తం 1,79,624 ఓటర్లలో 124520మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 62,868 మంది మహిళా ఓటర్లు, 61,640 పురుష ఓటర్లు , 12 ఇతరులు తమ ఓటు వినియోగించుకున్నారు. ఈనెల 13న ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కి ప్రక్రియ జరుగుతుంది. 13 సాయంత్రం కల్లా అన్ని డివిజన్లో ఫలితాలు వెలబడే అవకాశం ఉంది.

## నేటి నుండి మల్లన్న బ్రహ్మోత్సవాలు




ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 11(అక్షరం న్యూస్)

నేటి నుండి ఓదెల మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ నిర్వహి స్తారు ఓదెల మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మహారాష్ట్ర. ఇతర రాష్ట్రాలకు చెం దిన భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని బ్రహ్మోత్సవాలను తిలకిస్తారు. నేడు ప్రత్యేక అర్చకులు దూపం వీరభద్రయ్య ఆధ్వర్యంలో అగ్రోదకం, కృద్రాచరణం, శ్రీమహాగ ణపతిపూజ, గౌరీపూజ, శివపుణ్యాహావచనం, నాం ది సమారాధానం, రుత్విగ్వరణం, అఖండ దీపస్థా పన, హారతి, మంత్రపుష్పం, సాయంత్రం ధ్వజారోహణం, తీర్థప్రసాద కార్యక్రమాలు జరుగు తాయి. 13న ఉదయం బలిహరణ, దృష్టి కుం భోత్సవం, స్థాపిత మంటపారాధన, అగ్నిప్రతిష్ట రుద్రహవనం నిర్వహిస్తారు. ఉదయం 10:30 గంట లకు భ్రమరాంభ మల్లికార్జునస్వామి కల్యాణం జరుగుతుంది. స్వామివారి కళ్యాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. 14న నాక బలీ, గ్రామోత్సవం, 15న మహాశివరాత్రి సంద ర్భంగా ఉదయం 5 నుంచి సాయంత్రం 4గంటల వరకు సామూహిక రుద్రాభిషేకం, రాత్రి 8గం టలకు రథోత్సవం, రాత్రి 11:45 గంటలకు మహాహారతి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారుబ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో బి సదయ్య తెలిపారు

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఫిబ్రవరి 11:

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లక్ష్మి తండ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. లక్ష్మితండకు చెందిన నేతావత్ తిరుపతి(25) వ్యవసాయ కూలీ పని చేస్తూ తండాలోనే ఉంటున్నాడు. తిరుపతి తండ్రి నేతావత్ రామచంద్రం అతని భార్యతో కలిసి ఎనిమిది సం వత్సరాల క్రితం బతుకుదెరువు కోసం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెంకు వెళ్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. తల్లిదండ్రులు లక్ష్మితండలో లేకపోవడంతో ఒంటరిగా ఉంటున్న తిరుపతి మానసిక ఒత్తిడికి గురై ఇంటి స్లాబ్ కొండికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో కుచ్చుటోపీ

**500 మంది నుంచి 270 కోట్లు వసూళ్లు**

**ఎనిమిదేళ్లయినా అతీగతీ లేని ప్రాజెక్టు**

**ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు**

హైదరాబాద్,ఫిబ్రవరి11 ఊదరగొట్టే ప్రకటనలు ఇస్తారు. అతి తక్కువ ధరకే ప్లాట్స్ ఇస్తామంటూ ఊరిస్తారు. తీరా చూస్తే.. డబ్బులు కట్టించుకుని ఏళ్లకు ఏళ్లు.. వారి చుట్టూ తిప్పించుకుంటారు. డబ్బులు చేతిలో పడ్డాక.. ఉసూరమనిపిస్తారు. అంతా రియల్ మాయాజాలం. ఆ రియల్ మాయకు అమాయకులైన జనం మోసపోతున్నారు. హైదరాబాద్‌లో ఇలాంటి రియల్ మోసాలు చాలా జరుగుతున్నాయి. తాజాగా అలాంటి చీటింగ్ గ్యాంగ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కూకట్‌పల్లిలో వైట్ వాటర్ పేరుతో ప్లాట్స్ అమ్ముతున్నామని ప్రీలాంచ్ ఆఫర్ పేరుతో మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 500 మంది నుంచి 270 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. పదేళ్ల నుంచి ప్రాజెక్టు పేరు చెప్పి డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వైట్ వాటర్ కన్స్ట్రక్షన్ యజమాని అజయ్‌తో పాటు పలువురుపై కేసుల నమోదు చేసి సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసు మూసాపేట పవర్ నగర్ కాలనీకి చెందిన భోగాడి సుజాత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేశారు పోలీసులు. ఐతే ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. వైట్ వాటర్స్ యాజమాన్యానికి ఎ÷-లాట్ కొనుగోలు కోసం ఫిర్యాదుదారు సుజాత సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించారు. కానీ ఆమె తీసుకున్న ఎ÷-లాట్‌ను బ్యాంకులో తనఖా పెట్టినట్లు ఆమెకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మరోవైపు వైట్ వాటర్స్ యాజమాన్యం.. ఎ÷-లాట్ల కొనుగోలుదారులకు ఎ÷-లాట్లను స్వాధీనం చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. ఇప్పటికే డబ్బు చెల్లించి పదేళ్లు గడిచిపోయిందని బాధితులు చెబుతున్నారు. పైగా ధరలు పెంచడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు అమ్మారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వైట్ వాటర్స్ యాజమాన్యంపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిజానికి ఈ వైట్ వాటర్స్ ప్రాజెక్టు వెంచర్‌ను 2018లో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు కేవలం టవర్స్‌లో నిర్మాణం కొంతమేర పూర్తయింది. అ, ఆ టవర్ల బేస్‌మెంట్లు మాత్రమే పూర్తి చేశారు. ఇ, ఈ టవర్ల నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదు. నమోదు గడువు ఇప్పటికే రెండుసార్లు పొడిగించగా.. ఈ ఏడాది జూన్‌లో అది కూడా ముగియనుందని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. గతంలో డిసెంబర్ 2024, డిసెంబర్ 2025లో ఎ÷-లాట్లు హ్యాండ్ ఓవర్ చేస్తామని చెప్పి మోసం చేసినట్లు బాధితులు చెబుతున్నారు. వైట్ వాటర్స్ యజమాని అజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నారు. ముందస్తుగా డబ్బులు చెల్లిస్తే అతి తక్కువ ధరకే ఎ÷-లాట్ ఇస్తామంటూ అందరిని నమ్మించాడు అజయ్. దీంతో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో వచ్చిన దీనిని ఆకర్షితులై చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పటివరకు 270 కోట్ల రూపాయలకు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక్షచి పోలీసులకి ఇప్పటివరకు వందమంది కాంటాక్ట్ అయ్యారు. మరోవైపు పోలీస్ కేసు నుంచి తప్పించుకునేందుకు అజయ్ కొత్త నాటకానికి తెర తీసినట్టు బాధితులు చెబుతున్నారు. తమకు డబ్బులు ఇస్తామని చెప్పి నమ్మించి.. కొందరి చేత కేసులు విత్ డ్రా చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## మూసీ ప్రాజెక్టులో కీలక అడుగు

**భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్**



హైదరాబాద్,ఫిబ్రవరి11 మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఖీఆఅఒ) బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు .హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఏమైనా అభ్యంతరాలంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. సర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొత్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.

## ఎన్నికల అధికారుల తీరుపై ఎంపి ఆగ్రహం

నిజామాబాద్,ఫిబ్రవరి11 నిజామాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ హల్‌చల్ చేశారు. హరిచరణ్ మార్వాడీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలీసులు, ఎన్నికల సిబ్బందిపై అర్వింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థిని పోలీసులు బయటకు పంపేశారని, ఎన్నికల సిబ్బంది తమకు సహకరించడం లేదని ఎంపీకి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎంపీ.. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. సంగతి చూస్తాను అని పోలీసులను ఉద్దేశించి హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం పంపిన ఎంపీ అర్వింద్.. బీజేపీ అభ్యర్థిని బయటకు పంపిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# స్పీకర్ సమవర్తిగా ఉండాల్సిందే !



హైదరాబాద్,ఫిబ్రవరి11 స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరా÷- జాకడ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలను ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసు కోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది సుస్పష్టం. ఇకపోతే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ రాహుల్ విపక్ష నేతగా సరిగా మాట్లాడకపోతే దానికి సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. కానీ అసలు మైక్ ఇచ్చీ ఇవ్వనట్లుగా స్పీకర్ వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి వచ్చింది. ఇది కూడా మంచిదే. ఎలాగూ బలం ఉంది. స్పీకర పదవికి వచ్చిన ధోకా లేదు. కనీసంఈ సందర్భంగా అయినా పార్లమెంట్‌లో చర్చ సాగితే మంచిదే. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు మంగళవారంనాడు నోటీసులు ఇచ్చారు. నోటీసును లోక్‌సభ సెక్రటరీకి అందజేశారు. ఇండియా కూటమికి చెందిన 118 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు. సభలో మాట్లాడేందుకు విపక్ష నేతలకు స్పీకర్ అవకాశం ఇవ్వడం లేదంటూ ఈ నోటీసు ఇచ్చారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే పార్టీలు దీనికి మద్దతు పలుకగా, తృణమూల్ కాంగ్రెస్ ఇంతవరకూ సంతకం చేయలేదు. ఈ ప్రక్రియను సమీక్షించనున్నట్టు టీఎంసీ పిటిషన్‌పై ప్రతిపక్ష నేత సంతకం చేయడం సరైంది కాదని, రాహుల్ గాంధీ సంతకం చేయకపోవడానికి అదే కారణమని పేర్కొన్నాయి. కాగా, అవిశ్వాస తీర్మానం పరంగా లోక్‌సభలో బలాబలాలను చూసినప్పుడు లోక్‌సభలో అధికార పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉంది. 293 మందితో మెజారిటీ సభ్యుల బలం వారికి ఉండగా, విపక్షాలకు 214 మంది సభ్యుల బలం ఉంది. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా తెలుస్తుంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చకు అవకాశం ఉంటుంది. కానీ విపక్షాలకు అలాంటి

అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. మాజీ ఆర్మీచీఫ్ నరవాణె ఆముద్రిత పుస్తకంలోంచి కొన్ని పదాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడాలనుకున్న అవకాశం దక్కలేదు. ఒకవేళ ఆముద్రిత పుస్తకం ప్రస్తావన వద్దని చెప్పడం వేరు. కానీ అసలు మాట్లాడనీయక పోవడం సరికాదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. ఇకపోతే అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని ఓంబిర్లా నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడు తున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. ఇవన్నీ ఎలా ఉన్నా పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్దంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది.

# టాయ్‌లెట్ పేపర్ కన్నా నీచంగా వాడేసారు

- అనవసర యుద్ధాల్లోకి మమ్మలను లాగారు
- అఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడంతో తీరని నష్టం
- అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించి పాక్ రక్షణ మంత్రి




ఇస్లామాబాద్,ఫిబ్రవరి11 ఒక దేశానికి ఇంత కంటే అవమానం ఏముంటుందీ.. ప్రతి దానికీ అడుక్కోవటం మొదలైతే ఇంత కన్నా విలువ ఎవరిస్తారు.. పక్క దేశంపై ఏడుపులు, పెడబొబ్బులు.. దాడులు.. కుట్రలు, విధ్వంసంతో నిత్యం హింసతో బతికే దేశానికి ఇంత కంటే గౌరవం ఎవరిస్తారు.. ఇవన్నీ మన పక్కనే ఉన్న పాకిస్తాన్ దేశం గురించే.. పాకిస్తాన్ దేశాన్ని టాయిలెట్ పేపర్ కంటే నీచంగా.. నీచాతి నీచంగా చూస్తున్నారని స్వయానా రక్షణమంత్రి వాపోయారు. స్వయంగా పాక్ పార్లమెంట్‌లో ఏడుస్తూ చెప్పిన మాటలు.. పాకిస్తాన్ దేశం గౌరవం అమెరికా దగ్గర ఎలా ఉంది అంటే.. టాయిలెట్ పేపర్.. టిష్యూ పేపర్ కంటే నీచంగా ఉందంటూ ఆయన మాట్లాడిన మాటలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. పాకిస్తాన్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్ ఖవాజా ఆ దేశ పార్లమెంట్ సాక్షిగా షాకింగ్ కామెంట్స్ చేశారు. అమెరికా తన సొంత ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌ను టాయిలెట్ పేపర్ కంటే దారుణంగా వాడుకుని వదిలేసిందని వాపోయారు. అమెరికాతో సత్సంబంధాలు పాకిస్తాన్‌ను బలహీనపరిచి అస్థిరంగా మార్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1999 తర్వాత అమెరికాతో కలిసి పనిచేయాలని పాకిస్తాన్ తీసుకున్న నిర్ణయం దేశానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. పాకిస్తాన్ ఎప్పుడూ తమకు సంబంధం లేని యుద్ధాల్లోకి లాగబడిం దని ఆయన బహిరంగంగా అంగీకరించారు. అమెరికా తన రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం తమ దేశాన్ని వాడుకొందని అన్నారు. తర్వాత తమను టాయిలెట్ పేపర్ కంటే ఘోరంగా తీసిపారేసిందన్నారు. అఫ్గానిస్థాన్ విషయంలో 1999 తర్వాత అమెరికాతో చేతులు కలపడం తాము చేసిన పెద్ద తప్పిదమని అన్నారు. దీనివల్ల దేశం చాలా నష్టపోయిందని.. దాని పర్యవసానాలను ఇప్పటికీ అనుభవిస్తోందని వాపోయారు.1999లో అప్పటి పాక్ సైన్యాధిపతి జనరల్ పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని సైన్యం.. ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేసి అధికారాన్ని చేజిక్కించు కుందని ఆసిఫ్ ఖవాజా అన్నారు. 2001 తర్వాత అమెరికా మద్దతుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి తాలిబన్లకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అయితే, తాలిబన్లు తిరిగి తమపై హింసకు పాల్పడ్డారన్నారు. తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అగ్రరాజ్యం తమకు ఎటువంటి సహాయం చేయలేదని ఆరోపించారు. ఆఫ్ఘాన్‌పై అమెరికా చేసిన యుద్ధానికి పాక్ మద్దతు ఇవ్వడం ద్వారా తాలిబన్లకు పాకిస్తాన్ వ్యతిరేకంగా మారిందని ఒప్పుకున్నారు. అమెరికా చివరికి ఈ ప్రాంతం నుండి వైదొలగడంతో పాకిస్తాన్ దీర్ఘకాలిక హింస, తీవ్రవాదం, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నారు. అమెరికాను సంతృప్తి పరచడానికే పాక్ మాజీ సైనిక పాలకులు జియా-ఉల్-హక్, పర్వేజ్ ముషారఫ్ ఆఫ్ఘనిస్తాన్ యుద్ధంలో చేరారని పేర్కొన్నారు. మనం ఎదుర్కొన్న నష్టాలను ఎప్పటికీ భర్తీ చేయలేమని.. పాకిస్తాన్ చేసిన తప్పులను తిరిగి మార్చలేనివి అని అన్నారు. ఇటీవల అమెరికాతో పాక్ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు వ్యతిరేకంగా పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్ ఖవాజా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

# భూపాలపల్లిలో లక్ష రూపాయాలు సీజ్

జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి11 మున్సిపల్ ఎన్నికల వేళ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలింగ్ కేంద్రం సమీపంలో రూ.లక్ష రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 22వ వార్డులోని పోలింగ్ కేంద్రం సమీపంలోని ఒక బండ కింద డబ్బులు దాచి, ఓటర్లకు పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకుల చేతిలో ఉన్న డబ్బును పోలీసులు సీజ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఈ డబ్బులను పంచుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బుర్రా సదానందాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, కాంగ్రెస్ ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పట్టుబడిన సొమ్ముతో తమకెలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కావాలనే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నగామలో మున్సిపల్ ఎన్నికలో నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు చేయలేదని వాపోతున్నారు. వృద్ధుల కోసం వీల్ చైర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో వారిని చేతులపైనే మోసుకెళ్లాల్సి వస్తుంది.

# తొలి జీతంతో స్కూలు ప్రారభం





## నటి మోనాలిసా కీలక నిర్ణయం

మహా కుంభమేళాలో పూసల దండలు అమ్ముతూ ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన 'కుంభమేళా బ్యూటీ' మోనాలిసా ఇప్పుడు తన జీవితంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. తన మొదటి సినిమా నుంచి వచ్చే రెమ్యునరేషన్‌తో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభిస్తానని ప్రకటించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణ జీవితం నుంచి సినీ రంగం వరకు ఆమె చేసిన ఈ ప్రయాణం ఇప్పుడు ఎంతో మందికి ప్రేరణగా మారింది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సమయంలో మోనాలిసా దండలు అమ్ముతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమెకు అనూహ్యంగా సినిమా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం ఆమె సినీ పరిశ్రమలో అడుగుపెట్టి వరుస చిత్రాలతో బిజీగా మారింది. ఇటీవల ఆమె తొలి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భావోద్వేగానికి గురైంది. సినీ ప్రపంచంలోకి వచ్చినా తన పాత జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోనని, ఆ అనుభవాలే తనకు బలం ఇచ్చాయని తెలిపింది. ఇటీవల మోనాలిసా మళ్లీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి గంగా తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. తన జీవితాన్ని మార్చిన ఆ స్థలానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజానికి తిరిగి ఏదో చేయాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లోని ఖార్గోన్ జిల్లాలో బాలికల కోసం పాఠశాల స్థాపించాలన్నదే తన కల అని చెప్పింది. ఆ ప్రాంతాల్లో అమ్మాయిలకు సరైన విద్యావకాశాలు లేవని, చదువు లేక వెనుకబడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాలికల విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అందుకే తన సంపాదనను వ్యక్తిగత సౌకర్యాల కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం వినియోగించాలనుకుంటున్నానని మోనాలిసా స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమె మూడు సినిమాలతో బిజీగా ఉంది. అందులో రెండు తెలుగు చిత్రాలు కాగా, మరోటి హిందీ చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపూర్'. సినీ రంగంలో ఎదుగుతూ సమాజానికి సేవ చేయాలన్న ఆమె సంకల్పం నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.

# పవన్ షూటింగ్ చూసేందుకు వెళ్లి లాఠీ దెబ్బలు తిన్నా

### నటుడు సంతోష్ శోభన్ వెల్లడి

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కోసం ఒక ఘటనలో తాను కూడా లాఠీ దెబ్బలు తిన్నానని యంగ్ హీరో సంతోష్ శోభన్ తాజాగా వెల్లడించాడు. సంతోష్ శోభన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ' వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ ఆసక్తికర సంఘటనను గుర్తుచేసుకున్నారు. పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా ఎక్కువసార్లు చూడలేదని, అయితే ఒకసారి 'అత్తారింటికి దారేది' సినిమా షూటింగ్ సమయంలో ఆయనను చూసేందుకు వెళ్లిన అనుభవాన్ని పంచుకున్నారు. సంతోష్ శోభన్ మాట్లాడుతూ.. 'ఆ సమయంలో పవన్ కళ్యాణ్ గారి క్రేజ్ చాలా ఎక్కువగా ఉండేది. షూటింగ్ అవుట్‌డోర్‌లో జరగడంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడికి చేరుకున్నారు. పరిస్థితి అదుపు తప్పుతుందని భావించిన పోలీసులు జనాన్ని నియంత్రించేందుకు ప్రయత్నించారు. ఆ క్రమంలో తోపులాటలు జరిగాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. అప్పుడు అక్కడున్న అభిమానులతో పాటు నాకు కూడా లాఠీ దెబ్బలు పడ్డాయి' అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సంతోష్ శోభన్ నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా రిలీజ్‌కు ముందు ఈ వ్యాఖ్యలు చిత్రంపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి.

## ఓటిటిలోనూ దురంధర్ దూకుడు




ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్'. దాదాపు రెండు నెలలు థియేటర్‌లలో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ చిత్రం.. ఇప్పుడు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'ధురంధర్'.. జనవరి 30న నెట్‌ఫ్లిక్స్ (ఔIభ్గొ÷తిలీ) వేదికగా డిజిటల్ ప్రేక్షకుల ముందుకు అందుబాటులోకి వచ్చింది. స్ట్రీమింగ్‌కు వచ్చిన తొలిరోజు నుంచే వ్యూస్‌లో సత్తా చూపిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంటోంది. పదిరోజుల్లో ఈ సినిమాకు దాదాపు 16 మిలియన్ల వ్యూస్ (15.9) వచ్చినట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. మొదటి మూడు రోజుల్లోనే 7.6మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్-10 నాన్ ఇంగ్లీష్ ఫిల్మ్స్ జాబితాలో నెం.1 స్థానంలో నిలిచిన 'ధురంధర్'. ఫిబ్రవరి 2 నుంచి 8 వరకూ 8.2 మిలియన్ల వ్యూస్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఏకంగా 11 దేశాల్లో నం.1 స్థానంలో కొనసాగుతోంది. తొలిభాగం సూపర్ హిట్ కావడంతో చిత్రబృందం రెట్టింపు ఉత్సాహంతో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొదటి భాగానికి మించి ఇది విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత జ్యోతి దేశ్‌పాండే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అందుకే ఐదు భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. తొలి చిత్రానికి కొనసాగింపుగా 'ధురంధర్2' రెడీ అవుతోంది. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్ పార్ట్2పై అందరినీ ఆకట్టుకున్న విషయం తెలిసిందే.

# ఉస్మాన్ తారిక్ బౌలింగ్ శైలిపై సందేహం!!

పాకిస్థాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ శైలిపై క్రికెట్ అభిమానులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అతని శైలి త్రో బౌలింగ్‌లా ఉందని ఆరోపిస్తున్నారు. బౌలింగ్ చేసే సమయంలో అతను చేతిని ఆపి మరి బౌలింగ్ చేస్తున్నాడని, ఈ బౌలింగ్‌ను ఎలా అనుమతించారని ఐసీసీని నిలదీస్తున్నారు. అతని బౌలింగ్ గల్లీ క్రికెటర్ బౌలర్‌ను తలపిస్తుందని కామెంట్ చేస్తున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో కొలంబో వేదికగా జరిగన మ్యాచ్‌లో బరిలోకి దిగిన ఉస్మాన్ తారిక్(3/27) మూడు వికెట్లతో సత్తా చాటాడు. తన వినూత్నమైన బౌలింగ్‌తో అమెరికా పతనాన్ని శాసించాడు. అతని ప్రదర్శన కంటే బౌలింగ్ శైలి ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇది తొండాట అని, అతని బౌలింగ్‌ను పరీక్షించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లోనూ అతని బౌలింగ్‌కు కామెరూన్ గ్రీన్ కూడా షాకయ్యాడు. అతని బౌలింగ్‌పై సందేహం వ్యక్తం చేశాడు. అయితే అతని బౌలింగ్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మిస్టరీ స్పిన్నర్ అయిన ఉస్మాన్ తారిక్.. బంతిని విసిరే ముందు తన చేతులను విభిన్న కోణాల్లో తిప్పుతూ.. బ్యాటర్ దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తాడు. అతని యాక్షన్‌లో ఒక రకమైన 'హెజిటేషన్'ఉంటుంది. ఆగి ఆగి వేయడం వల్ల బ్యాటర్ టైమింగ్‌ను దెబ్బతింటుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, బంతిని విడుదల చేసే సమయంలో బౌలర్ చేయి 15 డిగ్రీల కంటే ఎక్కువ వంగకూడదు. ఉస్మాన్ తారిక్ యాక్షన్‌లో చేయి వంగడం లేదని ప్రాథమికంగా తేలడంతో అతనికి అనుమతి లభించింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) సమయంలో అతని బౌలింగ్ యాక్షన్ గురించి కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. అతను బంతిని విసురుతున్నాడని ఆరోపించారు. గతంలో ఒకసారి అతని యాక్షన్‌పై అనుమానాలు రావడంతో 'సస్పీషియస్ బౌలింగ్ యాక్షన్'కింద రిపోర్ట్ అయ్యింది. కానీ, అతను తన యాక్షన్‌ను సరిదిద్దుకుని మళ్ళీ మైదానంలోకి వచ్చాడు. ఉస్మాన్ తారిఖ్ చాలా వేగంగా ఫ్లిప్పర్లు, క్యారమ్ బాల్స్ వేయగలడు. బంతిని విడుదల చేసేటప్పుడు అతని చేయి చాలా కిందకు ఉంటుంది, దీనివల్ల బంతి తక్కువ ఎత్తులో వచ్చి బ్యాటర్‌ను ఇబ్బంది పెడుతుంది. బ్యాటర్లు అతని వేళ్లను చూసి బంతి ఏ దిశలో వస్తుందో కనిపెట్టడం చాలా కష్టం. ఈ కారణాలతోనే ఉస్మాన్ తారిఖ్‌ను పాకిస్థాన్ తమ జట్టులోకి తీసుకుంది. అతని బౌలింగ్ యాక్షన్‌పై మ్యాచ్ రిఫరీ అభ్యంతరం చెప్పేంత వరకు బౌలింగ్ చేస్తూనే ఉంటాడు.

# అభిషేక్ శర్మకు అనారోగ్యం!!

ఫిబ్రవరి 12న జరిగే టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, నమీబియా ఆడనున్నాయి. ఈ మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న టైంలో ఓపెనర్ అభిషేక్ శర్మ అనారోగ్యానికి గురయ్యాడనే వార్త అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. భారత జట్టు తదుపరి మ్యాచ్ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతుంది, అక్కడ మంగళవారం ఆటగాళ్లు ప్రాక్టీస్ చేశారు. అయితే, అభిషేక్ శర్మ ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. మంగళవారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో టీం ఇండియా ఆటగాళ్లు చాలా మంది పాల్గొన్నారు. గాయం నుంచి కోలుకున్న ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఢిల్లీలో జట్టుతో చేరాడు. సుందర్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనిపించాడు. అభిషేక్ శర్మ ఇంకా అనారోగ్యంతో ఉన్నాడని కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ పేర్కొన్నాడు. అనారోగ్యంతోనే అతను అమెరికాతో జరిగిన మ్యాచ్ ఆడాడని తెలిపారు. భారత కోచ్ ర్యాన్ టెన్ డోస్చాట్ మాట్లాడుతూ, "అభిషేక్ శర్మ ప్రస్తుతం కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. రెండు రోజుల్లో అతను పూర్తిగా ఫిట్‌గా ఉంటాడని, తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నాము." అమెరికాతో జరిగిన మ్యాచ్ లో, అభిషేక్ తన మొదటి బంతికే అవుట్ అయ్యాడు. అనారోగ్యం కారణంగా ఫీల్డింగ్ కు కూడా రాలేదు. సంజు శాంసన్ కూడా నెట్స్‌లో చెమటోడ్చాడు. ఫిబ్రవరి 12వ తేదీకి ముందు అభిషేక్ శర్మ ఫిట్‌గా లేకుంటే, సంజు శాంసన్‌ను జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉందని ఊహాగానాలు ఉన్నాయి. కంటిన్యూగా ఓపెనింగ్ అవకాశాలు పొందుతున్న శాంసన్ అనుకున్నంత రాణించలేకపోతున్నాడు. టీ20 ప్రపంచ కప్2026లో భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను అమెరికాతో 29 పరుగుల తేడాతో గెలుచుకుంది. తర్వాత మ్యాచ్ ఫిబ్రవరి 12న నమీబియాతో టీమిండియా తలపడనుంది, ఆ తర్వాత ఫిబ్రవరి 15న భారత్ ఐం పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఉంటుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా కొలంబోకు వెళుతుంది.

# వరుసగా వికెట్లు కోల్పోవడమే మా ఓటమిని శాసించింది

### మ్యాచ్ అనంతరం అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్

పవర్ ప్లేలో వరుసగా వికెట్లు కోల్పోవడం తమ ఓటమిని శాసించిందని అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ అన్నాడు. ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ అద్భుతంగా ఆడాడని చెప్పిన రషీద్ ఖాన్.. సూపర్ ఓవర్‌లో కాస్త తెలివిగా బ్యాటింగ్ చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ఉత్కంఠగా సాగిన తమ రెండో మ్యాచ్‌లో అఫ్ఘానిస్థాన్ డబుల్ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైంది. సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌ను అఫ్ఘానిస్థాన్ చేజార్చుకుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే డబుల్ సూపర్ ఓవర్‌లో గెలిచిన తొలి జట్టుగా సౌతాఫ్రికా చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రషీద్ ఖాన్.. తమ ఆటగాళ్ల ప్రదర్శనను కొనియాడాడు. 'మా బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. 10 ఓవర్లలోనే 100 పరుగులు చేసిన సౌతాఫ్రికాను 190 పరుగుల లోపు కట్టడి చేయడం మాములు విషయం కాదు. మా బౌలర్లు అద్భుతమైన పోరాట పటిమను కనబర్చారు. గుర్బాజ్ తనదైన శైలిలో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. మాకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చాడు. పవర్‌ప్లే చివర్లో వరుసగా మూడు వికెట్లు కోల్పోవడం మమ్మల్ని వెనక్కి నెట్టింది. దాంతో గుర్బాజ్ కూడా కాస్త ఒత్తిడికి గురై నెమ్మదించాల్సి వచ్చింది. అయినప్పటికీ సూపర్ ఓవర్‌లో 3 సిక్సర్లు కొట్టి మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లడం అద్భుతం. సూపర్ ఓవర్‌లో మేం కాస్త తెలివిగా బ్యాటింగ్ చేయాల్సింది. మాకు విజయవకాశాలు లభించాయి. కానీ బ్యాటింగ్ చేసేటప్పుడు ఇంకాస్త తెలివిగా వ్యవహరించి ఉండాల్సింది. ఒక మంచి డైవ్ లేదా ఒక మంచి బంతి.. ఫలితాన్ని మార్చేసేవి. 1 బంతికి 5 పరుగులు అంటే అది ఎవరికైనా సాధ్యమే. ఈ మ్యాచ్ నుంచి మేం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. గత ఏడాదిన్నర కాలంగా ఈ ఒక్క మ్యాచ్ గెలిచి తదుపరి రౌండ్‌కు వెళ్లాలని కష్టపడ్డాం. ఇది చాలా నిరాశ కలిగించే విషయం. కుర్రాళ్ళను మళ్ళీ మానసికంగా సిద్ధం చేయడం కష్టం. కానీ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆత్మగౌరవం కోసం ఆడాలి. మా దేశ ప్రజలు మా నుంచి విజయాలను కోరుకుంటున్నారు. వచ్చే మ్యాచ్‌లో మరింత దృఢమైన మనస్తత్వంతో..గొప్ప ప్రణాళికలతో బరిలోకి దిగుతాం.'అని రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు.

# ధోని ప్రపంచ రికార్డును సమం చేసిన డి కాక్



ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026లో చిన్న జట్లు అద్భుతంగా రాణిస్తాయి. పెద్ద జట్లను దాదాపు ఓడించినంత పని చేస్తున్నాయి. మరోవైపు స్టార్ క్రికెటర్లు రికార్డుల వేటలో పడ్డారు. దక్షిణాఫ్రికా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ క్వింటన్ డి కాక్ మాజీ భారత కెప్టెన్ ధోనీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. కెనడాతో జరిగిన మ్యాచ్‌లో క్వింటన్ రెండు క్యాచ్‌లు అందుకున్నాడు. దీంతో డికాక్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్ల రికార్డులో ధోనీతో సమం చేశాడు. టీ20 ప్రపంచ కప్‌లో డికాక్ మొత్తం 32 వికెట్లలో భాగస్వామిగా ఉన్నాడు. ధోనీ కూడా తన టీ20 ఇంటర్నేషనల్ కెరీర్‌లో 32 మంది బ్యాటర్లను వికెట్ కీపింగ్ ద్వారా డిస్మిసల్స్ చేశాడు. ఇప్పుడు డి కాక్ చరిత్ర సృష్టించడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నెక్స్ట్ మ్యాచ్‌లో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించవచ్చు. పొట్టి ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక వికెట్లలో పాలు పంచుకున్న వికెట్ కీపర్ విషయానికి వస్తే.. టాప్ లో క్వింటన్ డికాక్, ఎంఎస్ ధోనీ ఉన్నారు. కమ్రాన్ అక్మల్ మూడో స్థానంలో, వెస్టిండీస్ దినేష్ రామదిన్ నాల్గవ స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర, ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ ఐదవ స్థానంలో ఉన్నారు. కెనడాతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రోటీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ అర్ధ సెంచరీ సాధించి 59 పరుగులు చేశాడు. రయాన్ రికల్టన్ 33 పరుగులు, డేవిడ్ మిల్లర్ 23 బంతుల్లో 39 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 19 బంతుల్లో 34 పరుగులు చేశారు. కెనడా బౌలర్ అంష్ పటేల్ మెరిశాడు. 31 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. 214 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన కెనడా జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు మాత్రమే చేసింది. నవనీత్ ధాలివాల్ 64 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇతర బ్యాటర్ల నుంచి అతడికి సహకారం లభించలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609